మరమ్మతు పనులు నాణ్యతతో చేపడుతున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 10 : గణపసముద్రం మరమ్మతు పనులు నాణ్యతంగా చేపడుతున్నామని వనపర్తి ఎమ్మెల్యే మేఘా డ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సింగిల్‌విండో కార్యాలయం, గోదాంలు, మండలంలోని ఆగారం గ్రామంలో అదనపు తరగతి గదితో పాటు, వెంకటాంపల్లి గ్రామంలో సగర కమ్యూనిటీ భవనం , హైదరా బాడ్‌కు బస్సు, విద్యుత్ టవర్స్ పనులను డీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ డ్డి, నాయకులతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా టాటా సంస్థల అధినేత రతన్ టాటా మృతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా షంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గణపసముద్రం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రెస్ మీట్‌లు పెట్టారని, అలాంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తావులేదన్నారు. గణపసముద్రంలో ముంపునకు గురవుతున్న వ్యవ సాయ భూములకు ఎకరాకు రూ.13ల క్షల వరకు నష్టపరి హారం ఇప్పిం చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. గణపురం, పెద్దమందడి రెండు మండలాలను కలిపి ప్రత్యేకంగా వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, రెండు మండలాల రైతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సింగిల్‌విండో అధ్య క్షుడు మురళీధర్ డ్డి, వైస్ చైర్మన్ రాజు, కాంగ్రెస్ నాయకులు విజ య్‌కుమార్, వెంక ట్రేశ్వరరావు, రవీందర్ డ్డి, ప్రకాశ్, సాయిచర ణ్‌డ్డి, శ్యాంసుందర్ డ్డి, రమేశ్, డాక్టర్ నరేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, శేఖర్ డ్డి, విజయలక్ష్మి, బాబు, శ్రీ రాములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం

వాల్మీకి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు

గట్టు, అక్టోబర్ 10 : మండలంలోని గంగిమాన్‌దొడ్డి గ్రామంలో నిర్మిస్తున్న వాల్మీకి మహర్షి నూతన ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు తన వంతు సాయంగా గురువారం రూ.50వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులను గురిచేయడానికే కంకణం కట్టుకున్నదని, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. త్వరలోనే మనకు మంచి రోజులు వస్తాయి, ఇక శాశ్వతకాలం మనకు పండుగ రోజులు రాబోతున్నాయని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు హన్మంతు నాయుడిని శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జయసిం హట్డి, నూర్‌పా షా, వెంకటేశ్, రాము, భాస్కర్, రాజు నాయుడు, తిమ్మప్ప గౌడ్, నల్లా రెడ్డి, లబ్బన్న, వెంక ట్న, కృష్ణ, పరశురాములు, ఆంజనేయులు, ముని, నర్సింహులు, రమేశ్, సంతోష్, కర్రెప్ప, రాజు, తిమ్మరాజు, వాల్మీకి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్ట రేట్‌లో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్ఆర్ఎస్ దర ఖాస్తులు, ఇంకా పెండిం గ్‌లో ఉన్న దర ఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ , నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరి శీలించి నిబంధనల ప్రకారం ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకర ణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా మహి ళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత ఏడాది నిర్దేశించిన బ్యాంక్ లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలన్నారు. సమావేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లను పారదోలేందుకే పాదయాత్ర

మల్దకల్, అక్టోబర్ 10 : దేశ భవిష్యత్ పౌరులపైనే ఉందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజంలో మార్పు కోసం నడుము బిగించాల్సిన అవసరం ఉందని ఉమ్మడి జిల్లా విశ్రాంత డీఈవో విజయ్ కుమార్ అన్నారు. ఆయన సత్యశో ధ చేపట్టిన పాదయాత్ర గురువారం ద్వారా మల్దకల్ మండలానికి చేరుకున్నది. ఈ క్రమంలో తన శ్యుడు ప్రస్తుత అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు తన గురువు చేస్తున్న పాద యాత్రను అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ పాదయాత్రతో యువతలో మార్పు రావాలని ఆకాం క్షించారు. అనంతరం ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంక ట్రేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ర్చకుడు రమేశాచారి, బాబురావు, పద్మారెడ్డి ఆలయ సి బ్బంది శిష్యులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యం

గద్వాల టౌన్, అక్టోబర్ 10 : మాన సిక ఆరోగ్యం వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా ముఖ్య మైనదని ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యాకిరణ్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బస్తీ దవా ఖానలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై అవగా హన కల్పించారు. సమాజంలో చాలా మంది మానసికత ఆందో ళలకు గురువుతున్నారని , ఇందుకు సంబంధించిన వైద్యం ప్రతి జిల్లాలో అందుబాటులో ఉందన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక, ఎన్సీడీ కో ఆర్డి నేటర్ శ్యామ్‌సుందర్, ఏఎన్ఎంలు మార్త, సువర్ణ, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- ఘనంగా బతుకమ్మ సంబురాలు
- ఆడిపాడిన ఉద్యోగులు, మహిళలు

గద్వాల/గద్వాలటౌన్, అక్టోబర్ 10: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ సంబురాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవర ణలో గురువారం బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వ హించి సంబురాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను బతుకమ్మ సంబురాలు ప్రతిబింబిస్తాయని చెప్పారు. అనంతరం ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మలను పేర్చి సంబురాలు నిర్వహించారు. కలెక్టర్ సతీమణి బతుకమ్మ ఎత్తుకున్నారు. మహిళలతో కలిసి ఆడిపాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో రాం చందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్న మహిళలు

తేరుమైదానంలో ..

బతుకమ్మ సంబురాలను జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో గురువారం ఘనంగా నిర్వ హించారు. వివిధ ప్రాంతాల నుంచి మహి ళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చారు. తాము తెచ్చిన బతుకమ్మలను ఒక చోట పేర్చి ఆడిపాడారు. అనంతరం లింగంబావిలో నిమజ్జనం చేశారు. ఈ వేడుకలకు గద్వాల, అలంపూర్ ఎమ్మె ల్యేలు బండ్ల కృష్ణమోహన్ డ్డి, విజయుడులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

అయిజలో ..

అయిజ, అక్టోబర్ 10 : మున్సిపాలి టీలోని కోట్ల వీధి, దుర్గానగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో వేర్వేరుగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. అలాగే మండలంలోని పులికల్ లో మహి ళలు బతుకమ్మ సంబురాలు నిర్వ హించారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, అక్టోబర్10: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలు, ఉద్యోగులు సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్‌రావు, ఎంపీవో రఘురాములు, అధికారులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, అక్టోబర్ 10: మండలంలోని రామపురం శ్రీవిజ్ఞాన్ కాన్సెప్ట్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లక్ష్మీ రెడ్డి,గజేంద్ర రెడ్డి,ఆర్ఎన్ వెంకటేశ్వర్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి,దామోదర్ రెడ్డి,గ్రామ పెద్దలు ముఖ్యఅతిథులు పాల్గొన్నారు.

చెడుపై విజయానికి గుర్తుగా విజయదశమి

- ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, అక్టోబర్ 10 : చెడుపై మంచి సాధించిన విజ యానికి గుర్తుగా విజయదశమి పండుగను నిర్వహిం చకుం టకుని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో ఎస్పీ సతీస మేతంగా ఆయుధ , వాహన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి ఏడాది దసరా పండగకు ముందు ఆయుధ పూజ చేయడం సంప్రదాయంగా వస్తుందన్నారు. పోలీస్ సిబ్బందికి, ప్రజలకు ముందుస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏవో సతీశ్ కుమార్, ఆర్ ఐలు వెంకటేశ్, ఆరిఫ్, సీఐ నాగేశ్వర్‌రెడ్డి, గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఉన్నారు.

వనపర్తిలో ఆయుధాలకు పూజలు చేస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

ఎస్పీ కార్యాలయంలో ఆయుధ పూజ

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 : జిల్లా పోలీస్ సాయుధ కార్యాలయంలో ఆయుధ పూజను గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరి ధ్ సతీమేతంగా నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గదేవి అనుగ్రహంతో నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు విజయం వరించాలని ఎస్పీ ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయుధ దళ కార్యాలయంలో ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీస్ శాఖ సఫలీకృతం కావాలని దుర్గామాత కరుణ కటా క్షాలు జిల్లా పోలీసులకు ఎల్ల వేళల ఉండాలని ఆకాంక్షిస్తూ ఆయుధ పూజ చేశామన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి, జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ వీరా డ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సాయుధ దళ పోలీస్ అధికారులు శ్రీనివాస్, అప్పలనాయుడు, నాగభూ షణరావు, ఎస్సైలు జయన్న, రామరాజు, నరేశ్, శివకుమార్, సురేందర్ ఉన్నారు.

గద్వాలలో ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్పీ

పాముకాటుకు యువకుడు మృతి

బోయ లక్ష్మన్న (ఫైల్)

అయిజ, అక్టోబర్ 10 : పాము కాటుకు గురై యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. మండలంలోని మేడికొండ గ్రామానికి చెందిన ఆంజనేయులు, గోవిందమ్మ దంపతుల తనయుడు బోయ లక్ష్మన్న (24) యువకుడు బుధవారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్ల పాము కాటు వేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ స భ్యులు గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యులతో పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన మృతుడు హైదరాబాద్‌లో పలు పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటుండగా, దసరా పండుగ నిమిత్తం సొంత గ్రామానికి వచ్చి పాముకాటుకు గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగారు. గురువారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

పెబ్బేరు, అక్టోబర్ 10: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దవా ఖానలో చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులు మృతిచెందినట్లు ఎస్సై హరిప్రసాద డ్డి గురువారం తెలిపారు. పెబ్బేరు మండలం రంగాపురం వద్ద జాతీయర హదారిపై బుధవారం ట్రాలీ ఆటో ప్రమాదానికి గురై 15మంది గాయపడిన విషయం తెలి సిందే. తీవ్రంగా గాయపడిన చిన్న రాముడు (60), మునెన్న (70) ఏపీలోని కర్నూల్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై చెప్పారు. వీరు జోగు ళాంబ గద్వాల జిల్లా చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన వారు. ప్రమాదంలో గాయపడిన మిగితా వారు కర్నూల్, గద్వాల దవాఖానల్లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు.

ఆడపిల్ల పుట్టిందని వేధింపులు

కేటీదొడ్డి, అక్టోబర్ 10 : ఆడ పిల్ల పుట్టిందని మెట్టినింట్లో భర్త, మామ వేధిం పులు ఎక్కువ కావడంతో బాధితురాలు న్యాయం చేయాలంటూ కేటీదొడ్డి పోలీసులను ఆశ్రయించింది. కేటీదొడ్డి ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం మల్లాపురం గ్రామానికి చెందిన అరుణ, మల్లాపురం తండాకు చెందిన చంద్రనాయక్‌ను ఏడాది కిందట ప్రేమ వివాహం చేసుకున్నది. వారికి రెండు నెలల పాప ఉంది. ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి భర్త, మామ ఇద్దరు వేధిం పులకు గురి చేస్తుండేవారు. ప్రతిరోజూ మాన సికంగా, శారీరకంగా వేధిం చారు. ఈనెల 6వ తేదీ అరుణ భర్త, మామ ఇద్దరు కలిసి కొట్టడడంతో గాయాల య్యాయి. దీంతో బాధితురాలు భర్త, మామలు ఇద్దరు కలిసి వేధిస్తున్నారని ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై విచారించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో ఆరు గొర్రెలు మృతి

గోపాల్‌పేట, అక్టోబర్ 10 : విద్యుదా ఘాతంతో గొర్రెలు మృత్యువాత పడిన ఘటన రేవల్లి మండలంలోని గౌరి డ్డి పల్లి సమీపంలో చోటు చేసుకున్నది. బాధితుల కథన ప్రకారం రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన దొడ్డి కుర్మయ్యకు చెందిన గొర్రెలను గురువారం మేత కోసం గొరిదే విపల్లి శివారుకు తీసు కెళ్లాడు. గొర్రెలు మేసుకుంటూ ఓ రైతు పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవ శాత్తు విద్యుదాఘా తానికి గురై ఆరు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. వీటి విలువ రూ. 80వేల దాకా ఉంటుందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 : జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్ట రేట్‌లో వయోజన విద్యాధికారి, విద్యాధికారి, డీపీవో, మున్సిపల్ కమిషనర్, డీఎం హెచ్‌వో, గ్రామీణా భివృద్ధి శాఖ, ఇంటర్మీ డియట్ అధికారులతో గురువారం వయోజన విద్యపై సమీక్ష నిర్వ హించారు. 15ఏండ్ల వయసు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం నిర్వహిస్తుందని అందులో భాగంగా లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు వలం టీర్లను నిర క్షరాస్యులను బ్యాచింగ్ చేయాలని సూచించారు. 7,8,9తరగతులు చదువుతున్న విద్యార్థులు తమ కుటుంబంలో ఉన్న నిర క్షరా స్యులను అక్షరాస్యులుగా మార్చాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన స్వయం సహాయక సంఘాల సభ్యులు కనీసం 5నుంచి 10 మంది నిర క్షరాస్యులను తీసు కొని అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు నిర క్షరాస్యులైన తమ కుటుంబ సభ్యులను ఇంటి పక్కల వారిని ఈచ్ వన్ టీచ్ వన్ అనే కాన్సెప్ట్‌తో కనీస విద్యా భ్యాసం అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 15 ఏండ్లు దాటిన నిర క్షరాస్యులు 17వేల పైచిలుకు ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వయోజన విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీఈవో గోవింద రాజులు, డీపీవో సురేశ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డీఆర్‌డీఏ అరుణ, మహానంది పాల్గొన్నారు.

మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 10: జిల్లా కేంద్రంలో బుధవారం జరి గిన మర్డర్ కేసును వనపర్తి పోలీసులు ఛేదించారు. వనపర్తి మండలం చిమనగుంటపల్లి సమీపంలో అనుమానాస్పదంగా మృతిచెందిన మహిళ ఘటన తెలి సిందే. గోపాల్‌పేట మండలం ధర్మతండాకు చెందిన మృతురాలు శాంతమ్మ (42) మహిళ కూలీ పని చేస్తూ జీవిస్తుండేది. ఆమెకు ముగ్గురు సంతానం. ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి కూరగాయల కోసం వనపర్తిలోని గాంధీచౌ క్కు వచ్చింది. గాంధీచౌక్ సమీపంలోని బత్తిని ప్రభాకర్ అనే వ్యక్తి మద్యం, డబ్బులు ఆశ చూపి ఆమెను ప్రలో భపెట్టి ఆమెను శారీరకంగా అను భవించాలనే ఉద్దేశ్యంతో గాంధీచౌ క్కు ఉన్న వైన్ షాపు వద్ద ఆమెను తీసు కొచ్చాడు. మద్యం తీసుకొని బైక్‌పై ఎక్కించుకొని చిమనగుంటపల్లి శివారు ప్రాంతంలోకి చెత్త పొదల్లో ఉన్న బావి గట్టు దగ్గరకు తీసు కెళ్లాడని రూరల్ ఎస్సై మశ్చందర్ డ్డి తెలిపారు. ఆమెతో శారీరకంగా కలి శాక ఆమె డబ్బులు ఏవని అడుగగా అతనితో డబ్బులు లేక పోవడంతో బావి గడ్డ నుంచి బావిలోకి తోసేశాడని, ఆమె అప్పటికీ మునగక పోవడంతో కాలితో తొక్కిపట్టడంతో మృతిచెందిందని ఎస్సై తెలిపారు. ఆమె మృతిచెందిందని నిర్ణయించుకున్న తర్వాత బయటకు వచ్చి బైక్ తీసుకొని ఇంటికి వెళ్లాడని ఎస్సై చెప్పాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి జాగిలాలతో పరిశీలించామని, బావి గడ్డ మీద మద్యం సీసాలు, వాటర్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ గ్లాస్‌లు , ఒక జత చెప్పులు, బావిలో ఆకుపచ్చని చీర , బావికి కొద్ది దూరంలో కూరగాయల సంచి, పర్సు ఉన్నాయని ఎస్సై చెప్పారు. మృతురాలి ఆధార్‌కార్డుతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని ఎస్సై చెప్పారు. ఘటనా స్థలం వద్ద ప్రభాకర్ యొక్క ఆధార్‌కార్డు, బైక్ ఆర్సీ లభించాయని చెప్పారు. నిందితుడిని గాంధీచౌ క్కు పట్టు కొని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని, అతడిని గురువారం జ్యుడిషియల్ రిమాం డ్కు పంపించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మానసిక ప్రశాంతంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా జడ్జి రజిని

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 : మాన సిక ప్రశాంత తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా జడ్జి రజిని అన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మాన సిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు ప్రశాంతమైన జీవనం గడిపేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. . అదేవి ధంగా అదనపు జడ్జి రవికుమార్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసో సియే షన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్ యాదవ్, జిల్లా వైద్యా రోగ్య శాఖ అధికారి శ్రీనివాస్, మల్లేశ్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి రజిని

చట్టాలను వినియోగించుకోవాలి..

మెరు గైన సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు తగ్గట్టు తీసు కొస్తున్న చట్టాలపై ప్రజలకు అవగా హన ఉన్నప్పుడే సమసమాజ నిర్మాణం రూపుదిద్దుకుంటుందని లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాలనాగయ్య అన్నారు. గురువారం వనపర్తి పట్టణ పరి ధిలోని శ్రీనివాసపురంలో జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు డి.కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, రఘు, సఖి కేంద్ర నిర్వాహకులు కవిత పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జి

మల్దకల్, అక్టోబర్ 10 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామిని గురువారం జోగులాంబ గద్వాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గంటా కవితాదేవి దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకుడు స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

స్వామివారిని దర్శించుకుంటున్న జిల్లా జడ్జి కవితాదేవి

దేశం గొప్ప వ్యక్తిని కోల్పోయింది

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల అర్బన్, అక్టోబర్ 10 : దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ డ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రతన్ టాటా మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళు ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధత, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని కొని యాడారు. కార్యక్రమంలో నాయకులు రామన్ గౌడ్, వేణుగోపాల్, బాబర్, మురళి, శ్రీను, సాయి శ్యాంరెడ్డి, శ్రీకాం త్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, గోవింద్, నర్సింహా రెడ్డి, రమేశ్, లక్ష్మీకాంత్ రెడ్డి ఉన్నారు.

మృతులకు ఎమ్మెల్యే నివాళి

గద్వాల రూరల్/ ధరూరు, అక్టోబర్ 10 : గద్వాల మండలలోని చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన మునెప్ప, మొద్దు చిన్న రాముడు బుధవారం పెబ్బేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మృతులకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.అలాగే ధరూరు మండల కేంద్రానికి చెందిన హోటల్ గోకారప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే గురువారం గ్రామానికి చేరుకొని మృత డోనికి పూలమాల వేసి నివా ళుర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు రామకృష్ణ నాయుడు, సుదర్శన్ డ్డి, మాజీ ఎంపీటీసీ గంగన్న, మాజీ సర్పంచ్ సూరి, రఘు, వేణు, డీఆర్ విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కర్రెప్ప పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపులో మున్సిపల్ అధికారుల ద్వంద్వ వైఖరి

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 : మున్సిపల్ అధికారులు